క్లుప్తంగా

మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళి



వనపర్తి టౌన్: మానవుడే నా సందేశం, మనుష్యుడే నా సంగీతం అని ఎలుగెత్తి చాటిన మహాకవి శ్రీశ్రీ అని ప్రజావాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. మంగళవారం శ్రీశ్రీ 114వ జయంతిని పురస్కరించుకొని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహశర్మ, గంధం నాగరాజు, కావలి బాలస్వామి నాయుడు, వెంకటస్వామి, సత్యనారాయణచారి, లక్ష్మయ్య, బాలస్వామి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



ఆత్మకూర్: అక్రమంగా నిల్వ చేసిన మద్యం సీజ్ చేసినట్లు ఎస్ఐ నరేందర్ తెలిపారు. మంగళవారం ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న స్పెషల్ టీం సభ్యులు మండలంలోని మోట్లంపల్లికి చెందిన ఎద్దుల రాములు కిరాణషాపులో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని సమాచారంతో దాడులు నిర్వహించి రూ.4 వేల విలువ గల 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రాములుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ దాడుల్లో ఏఈఓ భానుచందర్‌రెడ్డి, టీంసభ్యులు రాములు, పాష, రమేష్ ఉన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

పెబ్బేరు రూరల్: ఓటర్ స్లిప్పుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ మురళీగౌడ్ సూచించారు. మంగళవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో బీఎల్ఓలు మంజులరాణి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు.

కంటి పరీక్షలు

వీపనగండ్ల: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 37 మందికి పరీక్షలు నిర్వహించగా.. 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు మండల వైద్యాధికారి రాజశేఖర్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మురళి తెలిపారు. 25 మందిని కంటి ఆపరేషన్ల కోసం మహబూబ్‌నగర్ తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామని పేర్కొన్నారు.

వాహన తనిఖీలు



కొత్తకోట రూరల్: పార్లమెంట్ ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి మంగళవారం రాత్రి వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం, డబ్బులు తీసుకెళ్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, ఓటర్లను ప్రభావితం చేసే ఏ కార్యక్రమాలైనా చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ

వీపనగండ్ల: మండలంలోని గోవర్ధనగిరిలో ఉపాధి పని చేస్తున్న కూలీలకు మంగళవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. తీవ్రమైన ఎండలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని మహిళలు అధికంగా నీటిని తాగాలని ఎంపీటీసీ ఈశ్వరమ్మ కూలీలకు సూచించారు.

సేవలు అందించడం అభినందనీయం

ఆత్మకూర్: ప్రభుత్వ వైద్యశాలల్లో సిబ్బంది ప్రైవేటుకు దీటుగా అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తున్నారని డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్ సిబ్బంది సేవలను కొనియాడారు. హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ.. పదవీ విరమణ పొందిన సామ్రాజ్యలక్ష్మిని మంగళవారం ఓ ఫంక్షన్‌హాల్‌లో చైర్‌పర్సన్ గాయత్రి, కమిషనర్ నాగరాజు, మాజీ ఎంపీపీ డాక్టర్ శ్రీధర్‌గౌడ్, వైస్‌ఎంపీపీ కోటేష్, వైద్యులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వృత్తిరిత్యా ఆమె అందించిన సేవలను కొనియాడుతూ అభినందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి శరత్‌బాబు, రవికుమార్ యాదవ్, సురేందర్‌గౌడ్, మండ్లరామకృష్ణ, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



‘సర్కార్’ విద్యార్థుల దూకుడు


ఎస్.రజిత (10)


అవంతిక (9.8)


ప్రణవి (9.7)


వైశాలి (9.7)


జస్వంత్ (9.5)


నందిని (9.5)


భవ్యశ్రీ (9.5)


చైతన్య


తస్లీమా బేగం (9.5)


ఎస్.భాస్కర్ (9.5)


నుజుహత్

ఆత్మకూర్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 360 మంది విద్యార్థులకు గాను 244 మంది ఉత్తీర్ణత సాధించగా.. అయోషనాజ్మీన్, భవ్యశ్రీ 9.5 జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు. కస్తూర్బా పాఠశాలలో 33 మందికి గాను 28 మంది విద్యార్థులు పాసయ్యారు. హారిక, అస్మితలు 8.5 జీపీఏ సాధించి టాపర్లు నిలిచారు. ఈసందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్ అభినందించారు.

అమరచింత: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం చదువుతున్న తస్లీమా బేగం 9.5 గ్రేడ్ సాధించింది. మండలంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీల్లో 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 210 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి భాస్కర్‌సింగ్ తెలిపారు.

పాన్‌గల్: పదో తరగతి ఫలితాల్లో పాన్‌గల్ మండలంలో 84.87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలో 10 ఉన్నత పాఠశాలలు, ఒక కస్తూర్బా విద్యాలయంలో కలిపి మొత్తం 357 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 303 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. పాన్‌గల్ కస్తూర్బా విద్యాలయంలో నందిని 9.5, మాందాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి జస్వంత్ 9.5, పాన్‌గల్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థు వినయ్‌కుమార్ 9.2, చైతన్య 9.0 జీపీఏలతో మండలంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు.

గోపాల్‌పేట: బుద్ధారం గురుకుల పాఠశాలలో చదువుతున్న సాయివర్షిత 10 జీపీఏతో ఉత్తీర్ణత సాధించడంతో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. గోపాల్‌పేట మండలంలో మొత్తం 388 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 310 మంది, రేవల్లి మండలంలో 139 మంది పరీక్ష రాయగా 118 ఉత్తీర్ణత సాధించారు.

కొత్తకోట రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 654మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 526మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 259మంది బాలురు, 267మంది బాలికలు ఉన్నట్లు ఎంఈఓ తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివిన ముసాపేట మండలం వేముల గ్రామానికి చెందిన ఎస్.రజిత 10జీపీఏ సాధించింది. పాఠశాలలో 97శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ మాలతి తెలిపారు. అదేవిధంగా జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో తబ్సుమ్ సుల్తానా 8.8, మౌనిక 8.7జీపీఏ సాధించారు. అమడబాకుల మోడల్ స్కూల్‌లో 93మంది విద్యార్థులకు గానూ 82మంది విద్యార్థులు పాసైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి తెలిపారు. ఎస్.భాస్కర్ 9.5జీపీఏ, గుడిసె సాయిశృతి 9.0జీపీఏ, భాస్కర్‌నాయక్ 9.0, అప్పరాల జెడ్పీహెచ్‌లో బి.కృష్ణవేణి 9.0, రాజేశ్వరి 9.0 జీపీఏ సాధించారు.


సాయివర్షిత (10)


ఉషశ్రీ (9.5)


జయంతి (9.5)


సాయిప్రియ


చరణ్‌తేజ (9.5)


పావనలాక్షిని (9.5)


హుమేరాతస్లీం


వినయ్‌కుమార్


భూమిక (9.5)


రిత్విక్ రాజ్ (9.2)

పెద్దమందడిలో..

పెద్దమందడి మండలంలో 434మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 393మంది విద్యార్థులు పాసయ్యారని మండల విద్యాధికారి జయశంకర్ తెలిపారు. బలిజపల్లి జెడ్పీహెచ్‌లో భాగ్యలక్ష్మి 9.2, భారతి 9.0, పెద్దమందడి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రణీత 9.2, స్వాతి 9.0, యుగంధర్ 9.0, కేజీబీవీలో కావేరి 8.7, ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో గౌరీ 9.2, సిరి 8.8, తులసి 8.7, ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలలో మోతిలాల్ 9.2, బన్ని 8.8, మహేష్ 8.7 జీపీఏ సాధించారు.

పెబ్బేరు రూరల్: పెబ్బేరు మండలంలో 595 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 577 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయిప్రియ 9.5 పాఠశాల టాపర్‌గా నిలిచింది. సూగూరు పాఠశాలలో 9.2 జీపీఏతో కార్తీక్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు. గుమ్మడం, అయ్యవారిపల్లి, ఎంజేపీ బాలికల పాఠశాలలో 100 శాతం సాధించారు. ఎంజేపీ పాఠశాలలో తేజస్విని, రక్షిత 10 జీపీఏ సాధించగా.. మరో 37 మంది విద్యార్థులు 9.8 సాధించారు. కేజీబీవీలో 9.2 జీపీఏతో ఐశ్వర్య పాఠశాల టాపర్‌గా నిలిచారు. మోడల్ పాఠశాలలో వైశాలి 9.7, పావనలాక్షిని, హుమేరా తస్లీం 9.5 సాధించారు.

శ్రీరంగాపురం మండలంలో 93.62 శాతం

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్రీన్ 9.2 జీపీఏతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. శ్రీరంగాపురం బాలికలలో ఎనిమిది మంది పరీక్ష రాయగా ఆరుగురు, వెంకటాపురంలో 17 మందికి 15మంది, నాగసానిపల్లి, కేజీబీవీలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అవంతిక 9.8, ఉషశ్రీ, జయంతి 9.5 సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు.

వనపర్తి మండలంలో..

చిట్యాల పాఠశాలలో 63 శాతం, రాజపేట పాఠశాలలో 84 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ప్రణవి 9.7 జీపీఏతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. పెద్దగూడెం 83 శాతం, కడుకుంట్ల 74శాతం, చందాపురం 85 శాతం, ఝాన్సీ 9.2 జీపీఏతో స్కూల్ టాపర్‌గా నిలిచారు. సవాయిగూడెం 66 శాతం, కేజీబీవీ 87.5శాతం సాధించారు.

వీపనగండ్ల: మండలంలోని 7 ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న 175 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 171 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన బత్తుల చరణ్‌తేజ 9.5 జీపీఏ, కస్తూర్బా పాఠశాలకు చెందిన భూమిక 9.5, తులసి 9.5, తూంకుంట ప్రభుత్వ పాఠశాలకు చెందిన సాయితేజ 9.5 సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

మదనాపురం: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 79 విద్యార్థులు పరీక్షలు రాయగా 52 మంది ఉత్తీర్ణులు కాగా మేకల శ్రీజ 8.7 జీపీఏ సాధించింది. అజ్జకొల్లు పాఠశాలలో 25 మందికి 24 మంది విద్యార్థులు పాసవ్వగా.. అజిత్ కుమార్‌గౌడ్ 8.8 జీపీఏ సాధించారు. కొన్నూరులో 19 మంది విద్యార్థులకు గాను 8 మంది, దుప్పల్లిలో పాఠశాలలో 40 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు పాసవ్వగా.. నాగమణి 8.5 జీపీఏ సాధించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 45 మంది విద్యార్థులకు గాను 44 మంది విద్యార్థులు పాసయ్యారు. సాయి కీర్తన 8.8 జీపీఏ సాధించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అనిల్‌కుమార్ 9.2 జీపీఏ సాధించారు.

బాలికలదే పై చేయి


శ్రీనిధి

ఖిల్లాఘనపురం: మండలంలోని 10 పాఠశాలల్లో 466 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 367 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బాగాంధీ తెలుగు మీడియం పాఠశాల 97 శాతం, ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 95 శాతం, తెలంగాణ మోడల్ పాఠశాలలో 92 శాతంతో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు శ్రీనిధి, రిత్విక్‌రాజ్, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి రాధిక 9.2 జీపీఏతో మండల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, పాఠశాలలకు ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యనాయక్ అభినందనలు తెలిపారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

మదనాపురం: మండలంలోని రామన్‌పాడులో గ్రామస్తులు కీళ్ల నొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న నేపథ్యంలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం కొనసాగింది. కీళ్ల నొప్పులు, జ్వర పీడితులు మొత్తం 30 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు పరిశుభ్రత పాటించడంతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా సత్వరమే స్థానిక వైద్యులను సంప్రదించాలని కోరారు. గ్రామంలో వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ముజాఫర్, ఏఎన్ఎం నర్మద, భారతమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలి రేట్లు పెంచాలి



వీపనగండ్ల: తీవ్రమైన ఎండలో ఉపాధి హామీ పథకంలో కూలీలుగా పనిచేస్తున్న వారి శ్రమకు గుర్తింపు లభించడం లేదని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. మంగళవారం వల్లభాపురం సమీపంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుకూలంగా ఉపాధి కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.

డ్రెయినేజీలో చెత్త తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

పాన్‌గల్: సాక్షి దినపత్రికలో ‘ప్రత్యేకాధికారులేరి’? అనే శీర్షిక సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి మంగళవారం డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ‘సాక్షి’ దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాని మోదీతోనే అభివృద్ధి


జిల్లా కేంద్రంలో ప్రచారం చేస్తున్న బచ్చురాము, నాయకులు

వనపర్తి: ప్రధాని మోదీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చురాము అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్, క్రీడాకారులను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీజేపీ అమలు చేయనున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రాలను వారికి అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ సీతారాములు, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మధు, అరవింద్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి డీకే అరుణను గెలిపించాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఓటర్లతో మాట్లాడారు. మోదీ హయాంలో దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. దేశ రక్షణ కోసం, ధర్మం కోసం డీకే అరుణను గెలిపించాలని కోరారు. అలాగే ఆత్మకూర్‌తో పాటు మండలంలోని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పుర ఫ్లోర్‌లీడర్ అశ్విన్‌కుమార్, అశోక్‌జీ, నారాయణ, మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ఆనంద్, బాలకృష్ణ, సద్దల వెంకట్, శ్యాం, సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.


గోవర్ధనగిరిలో..

అమరచింత: మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు ఓటు వేసి గెలిపించాలని మండలంలోని నాగల్‌కడ్మూర్, ధర్మపురం, పాంరెడ్డిపల్లి, సింగంపేట, అమరచింతలో బీజేపీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మేర్వరాజుతో పాటు స్థానిక బీజేపీ నాయకులు కరపత్రాలను ఇంటింటికీ పంచారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియచేస్తు మరోమారు బీజేపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మేర్వరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీతోనే దేశ సమైక్యతతో పాటు సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో నరాల నారాయణ, వెంకటేశ్వర్లు, మరాఠి అశోక్, భీంరెడ్డి, శ్యామ భాస్కర్, హరీష్, మల్లరెడ్డి అనిల్, అంజి, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల: బీజేపీ మూడోసారి గెలిపించడంతోనే సుస్థిర పాలన సాధ్యం అవుతుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం గోవర్ధనగిరిలో ఇంటింటి తిరుగుతూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాకేష్ యాదవ్, ఆంజనేయులు, జగదీష్‌గౌడ్, రాజు, గణేష్, పురేందర్, లోకేష్, రాకేష్ పాల్గొన్నారు.

పథకాల అమలు కాంగ్రెస్‌కే సాధ్యం


ఈర్లదిన్నెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత: దేశంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించి, బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి చల్ల వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలో హర్ గావ్- ఏక్ గంటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పేదల నడ్డి విరిచి కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో పేదలందరూ సంతోషంగా ఉంటారని, వారి అభ్యున్నతికి పార్టీ కష్టపడుతూనే ఉంటుందని తెలిపారు. రంగులు మార్చి మరోమారు మతోన్మాద భావంతో వస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్‌గౌడ్, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్‌ఖాన్, మహేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, తిరుమలేష్, పోసిరిగారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణ అధ్యక్షుడు మేస్త్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్నారని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరి సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బోయేజ్, పి.కృష్ణారెడ్డి, డాక్టర్ పిజె.బాబు, శ్రీనివాస్‌రెడ్డి, ముజీబ్ తదితరులు ఉన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి మద్దతుగా నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగన్న, రామకృష్ణ, మహదేవన్‌గౌడ్, బక్షి హనుమాన్‌రావు, మండల ఉపాధ్యక్షుడు వడ్డె కృష్ణ, వెంకట్‌నారాయణ, వేమన్న, టీసీ నాగన్న యాదవ్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొత్తకోటలో..

గోపాల్‌పేట: కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. మంగళవారం మండలంలోని తాడిపర్తి, నర్సింగాయపల్లి గ్రామాలకు చెందిన 130 మంది ఇతర పార్టీలకు చెందిన వారు హైదరాబాద్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జగ్గారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భవిష్యత్తులో మరింతమంది చేరనున్నట్లు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

లక్ష్మీనరసింహ యోగానందస్వామి రథోత్సవం


స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న పండితులు, పాల్గొన్న భక్తులు

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురంలో సోమవారం మధ్యరాత్రి నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహ యోగానందస్వామి రథోత్సవం కార్యక్రమం కనులవిందుగా సాగింది. స్వామివారి 125వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 19 నుంచి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నాటి నుంచి రాత్రి వేళలో లక్షదీపోత్సవం చేశారు. సోమవారం అర్ధరాత్రి స్వామివారిని తేరుపైకి చేర్చి భక్తులు పెద్ద సంఖ్యలో పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ స్వామివారి నామాన్ని స్మరించారు. తేరు గడ్డ వరకు లాగి అక్కడ పూజలు నిర్వహించి తిరిగి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. మంగళవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థావళి కార్యక్రమంలో భాగంగా స్వామివారిని, పాదుకలను గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరులో చక్రస్నానం చేయించి ఆలయంలోకి చేర్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఆలయంలో స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీవారు ఆయనకు స్వాగతం పలికారు.

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం



కొత్తకోట రూరల్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్డీఎస్) అధ్యక్షురాలు చిన్నమ్మథామస్ అన్నారు. కైలాస సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం సంకిరెడ్డిపల్లిలో ఉపాధి కూలీలకు బాల్యవివాహాలు చేయడంతో కలిగే అనర్థాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన బాలికలకు శారీరకంగా, మానసికంగా ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయని, చిన్న వయస్సులోనే గర్భధారణ రావడంతో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్యవివాహాలు చేయకూడదంటూ కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూలీలకు మజ్జిగ పాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రీతిసుధన్, సఖికేంద్రం సెంటర్ నిర్వాహకులు కవిత, కేస్ వర్కర్ శ్రావణి, కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆల్విన్‌థామ్, కౌన్సిలర్ హరికృష్ణ, రజినికాంత్ తదితరులు ఉన్నారు.

‘అక్షర సేవ’ అందరి బాధ్యత


కవుల ద్వారా పుస్తకాలను సేకరిస్తున్న సభ్యులు

వనపర్తి టౌన్: పుస్తకాల్లో నిక్షిప్తమైన జ్ఞాన సముపార్జనను భవిష్యత్తు తరాలకు అందించేందుకు అక్షర సేవకు విద్యావంతులు, కవులు, రచయితలు ముందుకు రావాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ కోరారు. పుస్తక సేకరణలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రముఖ కవులు వల్లభాపురం జనార్దన్, ఖాజామైనోద్దీన్, పలువురు రచయితల ద్వారా దాదాపు వెయ్యి పుస్తకాలను సేకరించారు. ఈ సందర్భంగా శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎందరో విజ్ఞులు పుస్తక పఠనంపై పట్టు సాధించి విజ్ఞానాన్ని పొందారని, అలాంటి వారి నివాసాల్లో విలువైన పుస్తకాలు ఉన్నాయని, వాటిని సేకరించి అవసరమైన విద్యా సంస్థలకు, గ్రంథాలయాలకు అందజేసేందుకు సాహితీ కళావేదిక కొన్నేళ్లుగా కృషి చేస్తుందని వెల్లడించారు. విద్యార్థులకు కవులకు, మేధావులకు, నిరుద్యోగులకు, చిన్నారులకు ఆసక్తిని, విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందరికీ చేరువ చేసేందుకు పుస్తక సేకరణతో అక్షర సేవకు శ్రీకారం చుట్టామని తెలిపారు. సేకరించిన ప్రతి పుస్తకం సద్వినియోగం అయ్యేలా జిల్లా నలుమూలల్లో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ అందిస్తున్నామన్నారు. మూడు, నాలుగేళ్ల కిందట సేకరించిన 20వేల పుస్తకాలను జిల్లా గ్రంథాలయంతో పాటుగా ఇతర గ్రంథాలయాలకు, పాఠశాలలకు సైతం అందించామని గుర్తుచేశారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతను పెంచేందుకు పుస్తక సేకరణతో అక్షర సేవకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

ఖిల్లాఘనపురం: అబద్ధాలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మకుండా వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎంపీపీ కృష్ణానాయక్, మండల ఇన్‌చార్జ్ నందిమల్ల అశోక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండలంలోని మానాజీపేటలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను పార్లమెంట్‌కు పంపితే ఈ ప్రాంతంలోని సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించి పరిష్కరించేందుకు కృషిచేస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నాగన్నయాదవ్, శివన్న, చుక్క కృష్ణయ్య, రవి, రాజు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.